ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు – నాన్ కేడరు అధికారుల కామన్ పూల్ - ప్రభుత్వ ఉప కార్యదర్శులుగ ప్రభుత్వ సహాయ కార్యదర్శుల(విభాగాధికారి వరుస) తాత్కాలిక పదోన్నతి మరియు నియామకములు-ఉత్తర్వులు జారీ.

సాధారణ పరిపాలన (అ. గో.-ఎఫ్.) శాఖ

జి.ఒ.ఆర్.టి. సంఖ్య:853 తేది. 15-4-2019.

పరిశీలించండి:

జి.ఒ.ఎంఎస్. సంఖ్య. 38, సాధారణ పరిపాలన (అ. గో.-ఎఫ్.) శాఖ, తేది. 25-3-2019.

***

ఉత్తర్వులు:

1996 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మరియు అధీన సేవల నియమముల నందలి 10(ఎ) నియమము ప్రకారము క్రింది ప్రభుత్వ సహాయ కార్యదర్శులను (ఏక విభాగము) (విభాగాధికారి వరుస) తాత్కాలికముగ, ప్రభుత్వ ఉప కార్యదర్శులుగ పదోన్నతి చేయుచూ వేతన శ్రేణి రూ. 56870-1460-58330-1560-63010-1660-67990-1760-73270-1880-78910-2020-84970-2160–91450-2330-100770-2520-105810లో వారి కెదురుగా పేర్కొనిన శాఖలో నియమించడమైనది:

వరుస సంఖ్య	పేరు, హోదా మరియు ప్రస్తుతం పనిచేయుచున్న శాఖ	పదోన్నతి పై ప్రభుత్వ ఉప కార్యదర్శిగ నియమించబడిన శాఖ
1	2	3
1	శ్రీ ఓ. హుస్సేనయ్య, ప్రభుత్వ సహాయ కార్యదర్శి, పాఠశాల విద్యా శాఖ	పాఠశాల విద్యా శాఖ
2	శ్రీ పి. ఎం. సుధాకర్ నాయుడు, ప్రభుత్వ సహాయ కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ	రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ
3	శ్రీ ఎస్. ఎర్మియ రాజు, ప్రభుత్వ సహాయ కార్యదర్శి, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ	వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ
4	శ్రీ కె. పురుషోత్తమ రెడ్డి, ప్రభుత్వ సహాయ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ	కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ
5	శ్రీ పి. బాలముని శేఖర్, ప్రభుత్వ సహాయ కార్యదర్శి, కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ	రెవెన్యూ శాఖ (ఒక ప్రభుత్వ ఉప కార్యదర్శి పోస్ట్ ను సాదారణ పరిపాలన శాఖ నుండి రెవెన్యూ శాఖకు కేటాయించడమైనది)
6	శ్రీ కె. వి. ఎన్. విజయ కుమార్, ప్రభుత్వ సహాయ కార్యదర్శి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ	సాధారణ పరిపాలన శాఖ

2. పైన పేర్కొనిన పదోన్నతులు పూర్తిగ తాత్కాలికము. ఎటువంటి నోటిసులు, కారణములు తెలుపకుండా, ఏ సమయమునైననూ పదోన్నతులు పొందిన పై అధికారులను తిరిగి ప్రభుత్వ సహాయ కార్యదర్శులుగా నియమించు అధికారము ప్రభుత్వమునకు కలదు. గౌ. ఆం. ప్ర. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, గౌ. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, గౌ. భారత సర్వోన్నత న్యాయస్థానములందు వ్యాజ్యములు ఉన్నచో, వాటి తుది ఉత్తర్వులకు లోబడి ఈ పదోన్నతులు ఉండును.

3. పేరా (1) లో పదోన్నతులు పొందిన ప్రభుత్వ సహాయ కార్యదర్శులు ఈ ఉత్తర్వులు అందిన 15 రోజుల నిర్దిష్ట కాల వ్యవధిలోపు ప్రభుత్వ ఉప కార్యదర్శులుగ విధులలో చేరవలెను. అవ్విధముగ విధులలో చేరని అధికారి యొక్క పదోన్నతి మరియు నియామకము దానంతటది రద్దగును మరియు ఆ అధికారి పేరు ఆమోదిత జాబితా నుండి తొలగింపబడును. జి.ఒ.ఎంఎస్. సంఖ్య. 145, సాధారణ పరిపాలన (సేవలు-డి) శాఖ, తేది.15-6-2004 నందలి నిబంధనల మేరకు, ప్రస్తుత ప్యానల్‌లో ప్రభుత్వ ఉప కార్యదర్శి పదవికి నియామక హక్కునూ, వారు కోల్పోవుదురు.

4. పై ఉత్తర్వులకు అనుగుణంగా సంబంధిత శాఖలు తగు చర్యలు గైకొని, నివేదికలు పంపగలరు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

ఎల్.వి. సుబ్రహ్మణ్యం
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

సంబంధిత అధికారులకు(ఆయా శాఖల ద్వారా),
పాఠశాల విద్యా (ఒ. పి.) శాఖ వారికి,
సాధారణ పరిపాలన (ఎస్టాబ్లిష్మెంట్-I) శాఖ వారికి,
వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ (ఒ. పి.) శాఖ వారికి,
గృహ నిర్మాణ (ఒ. పి.) శాఖ వారికి,
కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల (ఒ. పి.) శాఖ వారికి,
పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (ఒ. పి.) శాఖ వారికి,
రవాణా, రోడ్లు మరియు భవనముల (ఒ. పి.)శాఖ వారికి,
రివెన్యూ (ఒ. పి.)శాఖ వారికి,
సాధారణ పరిపాలన (ఎస్ సి.-డి) శాఖ వారికి,
సహాయ చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, సచివాలయం శాఖ, వెలగపూడి వారికి,
చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి,
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారి వ్యక్తిగత సిబ్బందికి,
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వారి వ్యక్తిగత సిబ్బందికి,
ఎస్. సి. / ఎస్. ఎఫ్.

// ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాదికారి(అ.గో.-ఎఫ్.)